ఇండస్ఇండ్ బ్యాంక్– మీ ఆర్థిక భాగస్వామి

ఇండస్ఇండ్ బ్యాంక్, లక్షలాది డిమాండింగ్ కస్టమర్లను విజయవంతంగా స్వశక్తులను చేసింది. ఇది, అత్యుత్తమతని సాధించడం ద్వారాను, దీర్ఘకాలిక సంబంధ బాంధవ్యాలను పెంపొందించుకోవడం ద్వారాను, నవీకరించబడిన పరిష్కారాలను అందజేయడం ద్వారాను మరియు వినూత్నమైన అంశాలను అనువర్తించడం ద్వారాను సాధ్యమైంది.

## మరింత సమాచారానికై:

- దయచేసి మా బ్యాంక్ బ్రాంచీలకు విచ్చేయ్యండి
- మా 24 గంటల ఫోన్ బ్యాంకింగ్‌ని 1860 267 7777 వద్ద కాల్ చెయ్యండి
- www.indusind.com పై లాగ్‌ఆన్ కండి
- premium.care@indusind.com కి ఈ–మెయిల్ చెయ్యండి

గమనిక: ప్రతిపాదించబడిన డాక్యుమెంటేషన్ మార్పుకి లోబడి ఉంటుంది మరియు ఇది ఇండస్ఇండ్ బ్యాంక్ వారి ఏకైక విచక్షణపై ఆధారపడి ఉంటుంది.

షరతులు, నిబంధనలు వర్తిస్తాయి.

Back

IndusInd Bank

# ఇండస్ఇండ్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు



Cover

## ఇండస్ఇండ్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ యొక్క అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు

అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు (ఎంఐటిసి) మరియు ఇక్కడ ఇవ్వబడిన సమాచారమంతా, ఇప్పటినుండి, అందరు క్రెడిట్ కార్డ్స్/ కార్డ్ హోల్డర్స్/క్రెడిట్ కార్డ్స్‌కి దరఖాస్తుదార్లు/ బ్యాంకు యొక్క కస్టమర్లు/ బ్యాంక్ వారి క్రెడిట్ కార్డ్ ప్రోడక్టుపై ఆసక్తి చూపుతున్న ప్రజలు అందరికీ వెంటనే వర్తిస్తుంది. ఎంఐటిసిలు మార్పుకు లోబడి ఉంటాయి. సదరు ఎంఐటిసిలు బ్యాంకువారి కార్డ్ హోల్డర్ అగ్రిమెంట్ యొక్క షరతులు, నిబంధనలకు అదనంగా ఉంటాయి మరియు వాటితోకలిసి చదవాలి.

## ఇండస్ఇండ్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ యొక్క అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు

ఛార్జీల షెడ్యూలు

| ఫీజు* | చేరుతున్నప్పటి ఫీజు | వార్షిక ఫీజు | యాడ్-ఆన్ కార్డ్ ఫీజు |
|---|---|---|---|
| ప్లాటినం ఓరా | ₹500 | సున్న | సున్న |
| ప్లాటినం ఓరా ఎడ్జ్ | ₹500 | సున్న | సున్న |
| ప్లాటినం సెలెక్ట్ | ₹999 | సున్న | సున్న |
| ప్లాటినం | ₹3000 | సున్న | సున్న |
| ఐకోనియా | ₹3500 | సున్న | సున్న |
| డ్యుఓ | ₹249 | సున్న | సున్న |
| పేబ్యాక్ | ₹249 | సున్న | సున్న |
| నెక్స్ట్ | ₹3499 | సున్న | సున్న |
| లెజెండ్ | ₹9999 | సున్న | సున్న |
| పినకల్ | ₹12999 | సున్న | సున్న |
| ఇంటర్‌మైల్స్ ఇండస్ఇండ్ బ్యాంక్ ఒడిస్సీ క్రెడిట్ కార్డ్ | ₹10000 | ₹4000 | సున్న |
| ఇంటర్‌మైల్స్ ఇండస్ఇండ్ బ్యాంక్ వ్యోజ్ క్రెడిట్ కార్డ్ | ₹2000 | ₹2000 | సున్న |



## ఇతర ఫైనాన్షియల్ ఛార్జీలు

| ఇంటరెస్ట్ ఛార్జి | నెలసరి రేటు | వార్షికరేటు |
|---|---|---|
| అన్ని కార్డులకీ | 3.83% | 46% |
| ఇంటరెస్ట్-ఫ్రీ (వడ్డీరహిత) వ్యవధి | 50 రోజులవరకు; ఒకవేళ పూర్తి బకాయి ఉన్న మొత్తం పూర్తిగా చెల్లించకపోతే, ఇంటరెస్ట్-ఫ్రీ (వడ్డీరహిత) వ్యవధి వర్తించదు. | |
| లేట్ (ఆలస్యపు) పేమెంట్ ఛార్జీలు | బకాయి ఉన్న మొత్తం (30 సెప్టెంబరు, 2020 వరకు)<br>₹100 వరకు – సున్న<br>₹101– ₹500 – ₹100<br>₹501– ₹1000 – ₹350<br>₹1001– ₹10000 – ₹550<br>₹10000 కు పైగా – ₹700 | బకాయి ఉన్న మొత్తం (1 అక్టోబరు 2020 నుండి)<br>₹100 వరకు – సున్న<br>₹101– ₹500 మధ్య – ₹100<br>₹501– ₹1,000 మధ్య – ₹350<br>₹1001– ₹10,000 మధ్య – ₹550<br>₹10,001– ₹25,000 మధ్య – ₹800<br>₹25,001– ₹50,000 మధ్య – ₹1100<br>₹50,000 కు పైగా – ₹1300 |
| ఓవర్ లిమిట్ ఛార్జీలు | కనీసం ₹500కు లోబడి, ఓవర్ లిమిట్ ఛార్జీలలో 2.5% | |
| రిటర్న్‌డ్ చెక్ | ₹250 | |
| ఔట్‌స్టేషన్ చెక్ ప్రోసెసింగ్ ఫీజు | ఇండస్ఇండ్ బ్యాంక్ లొకేషన్లు ఉన్న చోట్లనుండి మాత్రమే ఔట్‌స్టేషన్ చెక్కులు స్వీకరించబడతాయని దయచేసి గమనించండి | |
| క్యాష్ అడ్వాన్స్ ఛార్జీలు | అడ్వాన్స్ మొత్తంలో 2.5%, కనీసం ₹300కు లోబడి ( పయోనీర్ హెరిటేజ్, పయోనీర్ లెగసీ మరియు లెజెండ్ క్రెడిట్ కార్డులకు మినహాయించబడింది) | |
| ఇండస్ఇండ్ బ్యాంక్ ఏటిఎంలు కాని వాటికి బ్యాలెన్స్ ఎన్‌క్వైరీ ఛార్జీలు | ₹25 | |
| మెషీన్ సర్‌ఛార్జి, ఏటిఎంలవద్ద | కస్టమర్‌కి వర్తించే రేట్లవద్ద విధించబడుతుంది | |
| ఫారిన్ కర్నెసీ మార్క్-అప్ | 3.5%, క్రెడిట్ కార్డ్‌లపైన*<br>*ఇండస్ఇండ్ బ్యాంక్ లెజెండ్ క్రెడిట్ కార్డ్-1.8% (ప్రస్తుతం ఉన్న రేటువద్ద జిఎస్‌టి వర్తిస్తుంది, భారతదేశ ప్రభుత్వపు ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించిన విధంగా) | |

అమెరికన్ ఎక్స్‌ప్రెస్ ద్వారా కన్వర్ట్ (మార్పు) చెయ్యబడిన ఫారిన్ ఛార్జీలకు, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వారు మార్పిడి చేయబడిన మొత్తానికి 3.5% యొక్క కన్వర్షన్ ఫ్యాక్టర్‌ని వర్తిస్తారు, దీనిలో 1.5% లేదా మాచే నిర్ధారించబడిన మరియు మాచేమీకు సూచించబడిన రేటుని, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ ఉంచుకుంటుంది. యుఎస్ డాలర్లను తప్పనిచ్చి, వేరే ఇతర విదేశీ ద్రవ్యంలో చెయ్యబడిన ఛార్జీ, సదరు మార్పిడిని కనక అమెరికన్ ఎక్స్‌ప్రెస్ చేసినట్లయితే, అది మీ బిల్లింగ్ కరెన్సీలో మార్పిడి చెయ్యకముందు యుఎస్ డాలర్లలో మార్పిడి చేయబడుతుంది.

| | |
|---|---|
| రైల్వే బుకింగ్ ఛార్జీలు | వర్తించే విధంగా |
| వర్తించే విధంగాసేవింగ్స్ ప్లాన్ మార్పు (ఇండస్ఇండ్ బ్యాంక్ ప్లాటినం ఓరా, ప్లాటినం ఓరా ఎడ్జ్ క్రెడిట్ కార్డ్ మరియు ఇండస్ఇండ్ బ్యాంక్ గోల్డ్ క్రెడిట్ కార్డ్‌లకు) | ₹250 |
| ఫ్యూయల్ సర్‌ఛార్జి | 1% (₹400–₹4000 మధ్య ఉన్న ట్రాన్సాక్షన్లకు మినహాయించబడుతుంది; క్లాసిక్, గోల్డ్, బిజినెస్ గోల్డ్‌లపై వర్తించదు. ఫ్యూయల్ సర్‌ఛార్జిపై జిఎస్‌టి, ప్రమాణిత రేటు ప్రకారం వర్తిస్తుంది మరియు దీనిని కస్టమర్ భరించాలి) |
| ఇండస్ఇండ్ బ్యాంక్ వద్ద క్యాష్ పేమెంట్ ఫీజు | ₹100 |
| జిఎస్‌టి | ప్రస్తుత రేటువద్ద, భారతదేశ ప్రభుత్వపు ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించిన విధంగా |
| డూప్లికేట్ స్టేట్‌మెంట్ రిక్వెస్ట్ | ₹100 వరకు |
| రీఇష్యూ/ రీప్లేస్‌మెంట్ | ₹100 |
| ఛార్జి–స్లిప్ రిక్వెస్ట్ | ₹300 |
| ఛార్జి–స్లిప్ రిక్వెస్ట్ప్రయారిటీ పాస్ లౌంజ్ | ప్రతి విజిట్‌కీ, US$27 వరకు |

*అన్ని కార్డులకీ వార్షిక ఇంటరెస్ట్ ఛార్జి 46% అని దయచేసి గమనించండి; దీనిలో బేస్ రేట్ 11% మరియు 35% (దీనిలో రిస్క్ ప్రీమియం, టెనర్ ప్రీమియం, ఆపరేషన్స్ ఖర్చు మరియు మార్జిన్ చేరి ఉంటాయి– సదరు సేవలను కార్డు మెంబర్లకు అందజేసేందుకు. క్రెడిట్ కార్డులపై సీలింగ్ రేటు 48%– డిబిఓడి యొక్క పేరా 4 ప్రకారం, నం. డైరె. బిసి 93/ 13.03.2006–7 తేదీ మే 7, 2007నాడు; దీనిని ఆర్‌బిఐ ఎంసి డిబిఓడి పేరా 3 ప్రకారం, నం. ఎఫ్ఎస్‌డి. బిసి. 14/24.01.2011–12 తేదీ జులై 1, 20011 కలిసి చదువుకోవాలి.

**వర్తించే ఛార్జీలు/ఫీజులు దరఖాస్తు సమయంలో కస్టమర్‌కి తెలియజెప్పబడతాయి.**

**ఈ ఫీజులు కస్టమర్ యొక్క మొదటి నెల బిల్లులో విధించబడతాయి. ఛార్జీలు బ్యాంక్‌వారి ఏకైక విచక్షణ ప్రకారం సమయోచితంగా సవరించబడవచ్చు. సదరు ఛార్జీలు, ఏవైనా ఉంటే, ముందు నోటీసుతో, కస్టమర్‌కి తెలియజెయ్యబడతాయి.**



| స్టేట్‌మెంట్ సైకిల్: ప్రతినెలా 25వ తారీఖున | | |
|---|---|---|
| రకం | ట్రాన్సాక్షన్ తేదీ | మొత్తం |
| షాపర్స్‌స్టాప్ | 14 జనవరి 11 | ₹10,000 |
| పొందిన పేమెంట్ | 10 ఫిబ్రవరి 11 | ₹7,000 |

వడ్డీ గణనకి ఉదాహరణ: ₹10,000కనక పూర్తిగా, పేమెంట్ డ్యూ డేట్ (బకాయి చెల్లించవలసిన తేదీ)నాడు చెల్లించబడితే, ఎటువంటి వడ్డీ విధించబడదు. పైన చూపిన ఉదాహరణలో, 25 ఫిబ్రవరి 11 నాటి స్టేట్‌మెంట్‌లో వడ్డీ ఈ క్రింది విధంగా విధించబడుతుంది.

| రకం | ట్రాన్సాక్షన్ తేదీ | బకాయి మొత్తం | ఏ తేదీవరకు | రోజులు | వడ్డీరేటు | వడ్డీ |
|---|---|---|---|---|---|---|
| షాపర్స్ స్టాప్ | 14 జనవరి 11 | ₹10000 | 25 జనవరి 11 | 11 | 3.83% నెలకి/ 46% సాలీనా | 138.63 (11/365 రోజులు* 46%* ₹10,000) |
| 25 జనవరి 11 నాడు ఓపెనింగ్ బ్యాలెన్స్ | | ₹10000 | 10 ఫిబ్రవరి 11 | 16 | 3.83% నెలకి/ 46% సాలీనా | 201.64 (16/365 రోజులు* 46%* ₹10,000) |
| 10 ఫిబ్రవరి 11 నాడు ₹7000 చెల్లించబడింది | 10 ఫిబ్రవరి 11 | ₹3000 | 25 ఫిబ్రవరి 11 | 15 | 3.83% నెలకి/ 46% సాలీనా | 56.71 (15/365 రోజులు* 46%* ₹10,000) |
| 10 ఫిబ్రవరి 11 | | | | | | ₹396.98 |

పైన చూపిన నిదర్శనంలో వడ్డీ రేటు 3.83% నెలకి చొప్పున గణించబడిందని దయచేసి గమనించండి.

వడ్డీరేటు రోజువారీగా కార్డ్‌హోల్డర్ యొక్క ప్రస్తుత బకాయి మొత్తంపై గణించబడుతుంది. బకాయితేదీనాడు బకాయి మొత్తం కనక చెల్లించబడక పోతే, వడ్డీ విధించబడుతుంది. అన్నిరకాల ఫీజులు, ఛార్జీలు, వడ్డీ మరియు జిఎస్‌టిలపై కూడా వడ్డీ విధించబడుతుంది. అన్ని రకాల క్యాష్ అడ్వాన్సులపైనా, ట్రాన్సాక్షన్ తేదీ నుండి చెల్లింపు తేదీవరకు వడ్డీ విధించబడుతుంది. ముందుగా వడ్డీ రేటు 3.83% నెలకి చొప్పన (సాలీనా 46%) విధించబడుతుంది. బ్యాంకువారు తమ ఏకైక విచక్షణ ప్రకారం వడ్డీ రేటుని మార్చవచ్చు; ఇది, క్రెడిట్ హిస్టరీ, పర్చేజ్ ప్యాటర్న్స్, పేమెంట్ బిహేవియర్, కస్టమర్ యొక్క లాయల్టీ మరియు వింటేజ్‌ల వంటి అంశాలపై, ఆధారపడి ఉంటుంది, కానీ వాటికే పరిమితం కాదు. వడ్డీరేట్లు డైనమిక్‌గా ఉంటాయి మరియు ఇండస్ఇండ్ బ్యాంక్ వారిచే సమయోచితంగా సమీక్షించబడడం ఆధారంగా మార్పుకి లోబడి ఉంటాయి.

## క్రెడిట్ మరియు క్యాష్ విత్‌డ్రావల్ లిమిట్స్ (పరిమితులు)

- క్రెడిట్ లిమిట్: కార్డ్‌హోల్డర్‌కి కేటాయించబడిన గరిష్టమైన పరిమితి ఇది. అన్ని ట్రాన్సాక్షన్లూ, ఫీజులు మరియు ఛార్జీలు అన్నిటినీ కలుపుకుని మీ పూర్తి బకాయి మొత్తం ఈ లిమిట్‌ని అధిగమించకూడదు.
- క్యాష్‌లిమిట్: కార్డ్‌హోల్డర్‌కి కేటాయించబడిన గరిష్టమైన క్యాష్ అడ్వాన్స్ పరిమితి ఇది. ఈ లిమిట్, క్రెడిట్ లిమిట్ కన్నా తక్కువగా ఉంటుంది మరియు ఇది ఓవర్‌ఆల్ (సంపూర్ణ) క్రెడిట్ లిమిట్‌లో ఒక సబ్‌సెక్ట్.
- లభ్యమౌతున్న క్రెడిట్ లిమిట్: ఏ సమయంలోనైనా లభ్యమౌతున్న క్రెడిట్ లిమిట్ అనేది కేటాయించబడిన క్రెడిట్ లిమిట్‌కి మరియు ఆ సమయంలో కార్డుపైన ఉన్న ఔట్‌స్టాండింగ్ (బకాయి) బ్యాలెన్స్‌కి మధ్య ఉన్న తేడా.
- లభ్యమౌతున్న క్యాష్ లిమిట్: ఏ సమయంలోనైనా లభ్యమౌతున్న క్యాష్ లిమిట్ అనేది కేటాయించబడిన క్యాష్ లిమిట్‌కి మరియు ఆ సమయంలో కార్డుపైన ఉన్న ఔట్‌స్టాండింగ్ (బకాయి) క్యాష్ బ్యాలెన్స్‌కి మధ్య ఉన్న తేడా.
- ప్రతి కార్డు హోల్డరుకీ క్రెడిట్ మరియు క్యాష్ లిమిట్స్ మారుతూ ఉంటాయి మరియు ఇవి కార్డు హోల్డరుకి పంపే నెలవారీ స్టేట్‌మెంట్‌లో వెల్లడించబడతాయి.

## బిల్లింగ్ మరియు స్టేట్‌మెంట్

- బ్యాంకువారు కార్డు హోల్డరుకి ప్రతినెలా మంత్లీ (నెలవారీ) స్టేట్‌మెంట్‌ని, ప్రతి బిల్లింగ్ పీరియడ్ (వ్యవధి)కీ ఈ–మెయిల్ మరియు/లేదా ఫిజికల్‌గా, బ్యాంకువారు ప్రత్యేకించి పేర్కొన్న డెలివరీ విధానం ద్వారా పంపిస్తారు. ఈ వ్యవధిలో కార్డ్ అకౌంటులో ఏవైనా ట్రాన్సాక్షన్లు/ పేమెంట్ లేదా ఏదైనా బకాయి మొత్తం ఉంటే అది తెలియబడుతుంది.
- స్టేట్‌మెంట్ కనక పొందకపోయి ఉంటే కూడా, అది ఈ అగ్రిమెంట్ (ఒప్పందం) క్రింద కార్డ్‌హోల్డర్ విధులు మరియు బాధ్యతలను ప్రభావితం చెయ్యదు మరియు అతను/ఆమె పేమెంట్ డ్యూ డేట్ (చెల్లింపు చెయ్యవలసిన తేదీ)కి ముందు 'మినిమమ్ అమౌంట్ డ్యూ' (చెల్లించవలసిన కనీస మొత్తం) కనీసం చెల్లించవలసిన బాధ్యత కలిగి ఉంటారు.
- మినిమమ్ అమౌంట్ డ్యూ (చెల్లించవలసిన కనీస మొత్తం) అనేది టోటల్ అమౌంట్ డ్యూ (పూర్తి బకాయి మొత్తం)లో 5%గాను లేదా ఇండస్‌ఇండ్ బ్యాంక్ వారు తమ ఏకైక విచక్షణ ప్రకారం నిర్ధారించిన మొత్తంకానీ ఉంటుంది. మినిమమ్ అమౌంట్ డ్యూని చెల్లించడం వల్ల, ట్రాన్సాక్షన్ తేదీనుండి జరిగే మిగతా ట్రాన్సాక్షన్లపై వడ్డీ విధించబడడం జరుగుతుంది మరియు రీపేమెంట్ చేసే సమయం విస్తరించబడడం వలన తత్ఫలితంగా మీ మొత్తం బ్యాలెన్స్‌పైన వడ్డీ పేమెంటు కూడా ఉంటుంది, అని దయచేసి గమనించండి. ఉదా: ₹10,000 ట్రాన్సాక్షన్‌కి, ఒకవేళ కేవలం మినిమమ్ అమౌంట్ డ్యూ (కనీసం ₹100కి లోబడి)ని మాత్రమే ప్రతి నెలా @3.83% చొప్పున చెల్లిస్తూ ఉంటే, ఈ పూర్తి బకాయి మొత్తాన్ని మొత్తం చెల్లించడానికి మీకు 272 నెలలు పడుతుంది. అంతేకాక, ఇఎంఐలు మరియు క్రెడిట్ లిమిట్‌కన్నా ఎక్కువ ఉన్న ఏ మొత్తం ఐనా సరే, ఇవి మినిమమ్ అమౌంట్ డ్యూకి చేర్చబడతాయి అని గమనించండి.



- ఒకవేళ నెలవారీ స్టేట్‌మెంట్‌ని పొందకపోయివున్నా లేదా అందులో ఏవైనా తప్పొప్పులు ఉన్నా, కార్డ్ హోల్డర్ తన స్టేట్‌మెంట్ బిల్లింగ్ తేదీ నుండి 15 రోజుల లోగా బ్యాంకువారికి తెలియజేయాలి. ఒకవేళ కార్డ్ హోల్డర్ బ్యాంకువారికి సదరు విషయాన్ని తెలియజేయకపోతే, సదరు స్టేట్‌మెంట్ అందజేయబడినదని రూఢిగా పరిగణించబడుతుంది.

## బిల్లింగ్ మరియు స్టేట్‌మెంట్

పేమెంట్స్ (చెల్లింపులు) అన్నీ ఇండియన్ రుపీస్‌లోనే జరగాలి. కార్డ్‌హోల్డర్ బ్యాంక్‌కి పేమెంట్ చేసేందుకై, ఈ క్రింది విధానాలను మాత్రమే అనుసరించాలి:

1. 'స్విఫ్ట్ పే' అభిమతాన్ని www.indusind.com పై వాడుతూ, ఏ బ్యాంకు అకౌంటునుండైనా చెల్లించవచ్చు.
2. ఎన్ఇఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ వీసా మనీ ట్రాన్స్‌ఫర్ సదుపాయాన్ని వాడుతూ ఒక నాన్–ఇండస్‌ఇండ్‌బ్యాంక్ అకౌంటునుంచి ఆన్‌లైన్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ చెయ్యవచ్చు.
3. ఇండస్‌ఇండ్‌బ్యాంక్ క్రెడిట్ కార్డ్ నం. XXXXXXXXXXXXXXXXXX పేరున చెక్కు/డ్రాఫ్టని చేసి, ఇండస్‌ఇండ్‌బ్యాంక్ బ్రాంచీలు/ ఏటిఎంలలో డిపాజిట్ చెయ్యవచ్చు. మీరు చెల్లింపు తేదీకి కనీసం నాలుగు పనిచేసే రోజుల ముందు చెక్కులను డిపాజిట్ చెయ్యండి; ఇందువల్ల మీ కార్డ్ అకౌంటుకి సమయోచితమైన క్రెడిట్ దొరుకుతుంది మరియు పీనల్ ఛార్జీలు విధించబడవు. చెక్కు వెనక భాగాన్న మీ మొబైల్ నంబర్ని రాయండి. మీ చెక్కు దొరకగానే మీకు ఎస్ఎంఎస్ పంపిస్తాము.
4. ఇండస్‌ఇండ్‌బ్యాంక్ బ్రాంచీలలో క్యాష్ (రొక్కం) జమా చెయ్యవచ్చు.
5. మీ ఇండస్‌ఇండ్‌బ్యాంక్ అకౌంటులో ఆటో పేమెంట్ ఫెసిలిటీని ఆక్టివేట్ చెయ్యడం ద్వారాను లేదా మీ నాన్– ఇండస్‌ఇండ్‌బ్యాంక్ అకౌంటుపై ఎన్ఏసిహెచ్ ఫెసిలిటీ ద్వారాను. మరిన్ని వివరాలకై ఫోన్ బ్యాంకింగ్‌ని సంప్రదించండి. కార్డ్ ఔట్‌స్టాండ్‌కి విరుద్ధంగా పొందబడిన పేమెంటుని, అన్ని ఇఎంఐలు, టాక్సులు, ఫీజులు, ఇతర ఛార్జీలు, ఇంటరెస్ట్ ఛార్జీలు, క్యాష్ అడ్వాన్స్ మరియు పర్చేజ్, ఈ వరుస క్రమంలో, అడ్జస్ట్ చెయ్యబడతాయి.

## సంప్రదింపు ఛానెల్స్

- కార్డ్‌హోల్డర్ తన విచారణలు మరియు/లేదా తమ ఆందోళలకు పరిష్కారం దొరికేందుకు, బ్యాంకువారిని ఈ క్రింది కమ్యునికేషన్ ఛానెల్స్‌లో దేనిద్వారానైనా, సంప్రదించవచ్చు:

1. 24–గంటల ఫోన్ బ్యాంకింగ్ నంబర్: 18602677777
2. ఈ మెయిల్: premium.care@indusind.com

3. బ్యాంక్ వారి క్రెడిట్ కార్డ్ యూనిట్‌కి ఇక్కడ రాయడం ద్వారా: ఇండస్‌ఇండ్‌బ్యాంక్ లిమిటెడ్ (క్రెడిట్ కార్డ్స్ డివిజన్), పిఓ బాక్స్ 9421, చకాలా, ఎంఐడిసి, అంధేరీ (తూర్పు), ముంబయి 400 093

4. పరిష్కారం చెందని ఆందోళనలకై, ఇక్కడ రాయండి: హెడ్ కార్డ్ సర్వీసెస్, ఇండస్‌ఇండ్‌బ్యాంక్ లిమిటెడ్ (క్రెడిట్ కార్డ్స్ డివిజన్), పిఓ బాక్స్ 9421, చకాలా, ఎంఐడిసి, అంధేరీ (తూర్పు), ముంబయి 400 093 లేదా ఈమెయిల్ చెయ్యండి: head.cardservices@indusind.com

   ఒకవేళ మీకు హెడ్ కార్డ్ సర్వీసెస్ నుండి 7 రోజులలోగా జవాబు రాకపోతే, మీరిక్కడకు రాయచ్చు: ఇండస్‌ఇండ్‌బ్యాంక్ లిమిటెడ్, సోలిటేర్ పార్క్, 167, గురు హర్‌గోవింద్‌జీ మార్గ్, అంధేరీ–ఘాట్‌కోపర్ లింక్ రోడ్, చకాలా, అంధేరీ (తూర్పు), ముంబయి 400 093

   ఈ మెయిల్: nodal.officer@indusind.com

   దయచేసి, మీరు మాకు పంపించే అన్ని ఉత్తరాలలోనూ, మీ ఇండస్‌ఇండ్‌బ్యాంక్ క్రెడిట్ కార్డు నంబరు మాత్రం తప్పక రాయండి.

## డీఫాల్ట్ (చెల్లించకపోవడం)

- ఒకవేళ డీఫాల్ట్ జరిగిన సందర్భంలో, కార్డ్‌హోల్డర్‌కి ఇండస్‌ఇండ్‌బ్యాంక్ వారి ప్రతినిధి ద్వారా సమయోచితంగా రిమైండర్లు (జ్ఞాపికలు) పంపబడతాయి. వీటిలో క్రెడిట్ కార్డు అకౌంటులో ఉన్న బకాయిని వసూలు చేసేందుకై, ఇండస్‌ఇండ్‌బ్యాంక్ నియమించిన తృతీయ పక్షాలు కూడా ఉంటాయి. ఇంతేకాక, పోస్ట్, ఫ్యాక్స్, టెలిఫోన్, ఎలెక్ట్రానిక్ మెయిల్, ఎస్‌ఎంఎస్ మెసేజింగ్ ద్వారా మరియు/లేదా మీకు గుర్తు చేసేందుకు, ఫాలోఅప్ చేసేందుకు మరియు బకాయిని వసూలు చేసేందుకు వారు ప్రతినిధులను నియమించవచ్చు. సదరువిధంగా నియమించబడిన ఏ తృతీయ పక్షమైనా, ఈ బకాయి సేకరింపులకు, సమయోచితంగా వర్తించే, కోడ్ ఆఫ్ కాండక్ట్‌ని పాటించి తీరాలి.

ఒకవేళ కార్డ్ హోల్డర్ డీఫాల్ట్ (చెల్లించకపోవడం) చేసిన సందర్భంలో, బ్యాంకువారి తమ ఏకైక విచక్షణతో ఈ క్రింది వాటికి అర్హులై ఉంటారు:

- కార్డ్‌హోల్డర్‌కి అందజేయబడిన క్రెడిట్ కార్డు సదుపాయాలను అన్నిటినీ విరమించడం
- కార్డుపై బకాయి ఉన్న మొత్తాన్ని అంతా వెంటనే చెల్లించమని కార్డుహోల్డర్‌ని అడగడం.
- బ్యాంకులో కార్డు హోల్డరు పేరుతో ఉన్న డబ్బు/ డిపాజిట్లు/ అకౌంట్లకు విరుద్ధంగా ఈ బకాయి మొత్తాన్ని లీయన్/ సెట్–ఆఫ్ (చెల్లించుకుని) చేసే బ్యాంక్ వారి అధికారాన్ని ఉపయోగించడం.
- బ్యాంకువారి ద్వారా, చట్టబద్ధమైన పద్ధతిలో బకాయి ఉన్న మొత్తాన్ని పూర్తిగా వసూలు చేసుకునేందుకు లియన్/ సెట్–ఆఫ్ చేసుకునేందుకు స్వచ్ఛందంగా చర్య తీసుకోవడం.
- కార్డ్‌హోల్డర్‌కి ముందు నోటీసు లేకుండా మరియు గోప్యతను వహిస్తూ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి లేదా మరే ఇతర అధికారులకు, క్రెడిట్ బ్యూరోకి లేదా మరే ఇతర ప్రభుత్వ అధికార సంస్థ లేదా మరే ఇతర బాడీకి/ వ్యక్తికి కార్డ్ హోల్డర్ ఐడెంటిటీ (గుర్తింపు) తెలియజేసి, సదరు కార్డ్ హోల్డర్ ఈ విధంగా డీఫాల్ట్ చేశాడని తెలియజెప్పడం.

బ్యాంకువారు తమ ఏకైక విచక్షణతో ఈ క్రింది సందర్భంలో ఎటువంటి డీఫాల్ట్ రిపోర్టునైనా విరమించుకునే అర్హత కలిగి ఉంటారు:

- సదరు డీఫాల్టర్ కనక బ్యాంకుతో తనకున్న పూర్తి బకాయి మొత్తాన్ని చెల్లించినా లేదా బ్యాంకువారి డ్యూస్ (బకాయి)ని సెటిల్ చేసినా
- బ్యాంకువారు అర్జీపెట్టుకున్న లేదా వారికి విరుద్ధంగా ఫైల్ చేసిన చట్టబద్ధమైన సూట్ మూలంగా, సదరు కార్డ్‌హోల్డర్‌ని బ్యాంక్‌కి విరుద్ధంగా డీ–లిస్ట్ చెయ్యమని ఒక కోర్టు నిర్ణయం కనక జారీ చెయ్యబడితేను. ఈ నిర్ణయాలు ఒక్కొక్క కేసుని బట్టి, వ్యక్తిగత సమీక్షల ఆధారంగా తీసుకోబడతాయి.
- ఒకవేళ కార్డు హోల్డర్ మరణించినా లేదా శాశ్వత వికలాంగత్వం పొందినా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ వారు చట్టప్రకారం లభ్యమౌతున్న మరియు తమ ఏకైక విచక్షణనుబట్టి, సదరు కార్డ్ అకౌంట్(లు) ఔట్‌స్టాండింగ్స్ (బకాయి మొత్తాలను) వసూలు చేసుకునేందుకు అన్ని పద్ధతులనూ వాడే హక్కు కలిగుంటారు; వీటిలో వర్తించే ఇన్స్యూరెన్స్ కవర్ నుండి లేదా కార్డ్ హోల్డర్ యొక్క దాయాదులు/ ఎగ్జిక్యూటర్స్/ అడ్మినిస్ట్రేటర్స్ నుండి సదరు బకాయి మొత్తాలను వసూలు చేసుకోవడం చేరి ఉంటుంది.

## కార్డ్‌హోల్డర్‌షిప్ టెర్మినేషన్/ రివోకేషన్ (అంతం చెయ్యడం/ రద్దు చెయ్యడం)

- కార్డ్‌హోల్డర్ ఈ ఒప్పందాన్ని ఏసమయంలోనైనా సరే, వ్రాత అభ్యర్థన ద్వారాను లేదా ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఫోన్ బ్యాంకింగ్‌కి కాల్ చెయ్యడం ద్వారాను, సదరు క్రెడిట్ కార్డుతో సహసంబంధమైన అన్ని సదుపాయాలు మరియు ప్రయోజనాలను అంతం చెయ్యమని అభ్యర్థన చెయ్యడం ద్వారా, అంతం చేసుకోవచ్చు.
- క్రెడిట్ కార్డ్ అకౌంటుకి సంబంధించిన అన్ని బకాయి మొత్తాల చెల్లింపు బ్యాంకువారు పొందిన తర్వాతనే టెర్మినేషన్ పరిగణనలోకి వస్తుంది.
- బ్యాంకువారు క్రెడిట్ కార్డ్ ఫెసిలిటీని తక్షణమే ఏసమయంలోనైనా, తమ ఏకైక విచక్షటతోను లేదా ఏదైనా సమయపు ఆంక్షలతోను, ముందు నోటీసు లేకుండానే అంతం చెయ్యచ్చు. బ్యాంకువారు క్రెడిట్ కార్డ్ ఫెసిలీటలను అంతం చేసినప్పుడు, ఆ కార్డ్ అకౌంట్‌లో బకాయి ఉన్న (ఇంకా డెబిట్ చెయ్యని ఛార్జీలు లేదా క్యాష్ అడ్వాన్స్‌లతో సహా) మొత్తం అంతా తక్షణం చెల్లించబడవలసి ఉంటుంది. అటువంటి సందర్భంలో, బ్యాంకువారికి, తమ బ్యాంకు రికార్డుల ప్రకారం, సదరు క్రెడిట్ కార్డ్/పిన్ వాడుక ద్వారా జరిగిన అన్ని విత్ డ్రావల్స్/ ట్రాన్స్‌ఫర్లనూ కార్డ్ అకౌంటుకి డెబిట్ చేసే కార్డ్‌హోల్డర్ యొక్క ఎక్స్‌ప్రెస్ అథారిటీ (అనుజ్ఞ) ఉంటుంది, ఇది నిర్ణాయకమైనది మరియు అనివార్యమైనది అవుతుంది.
- ఒకవేళ కార్డ్‌హోల్డర్(లు) క్రెడిట్ కార్డ్ కనక ఎన్నడూ వాడబడకపోయినా లేదా 90 రోజుల కన్నా ఎక్కువ రోజులు వాడకపోయినా, అప్పటివరకు జమ అయివున్న ప్రయోజనాలు విరమించబడతాయి. సదరు విరమింపుకి ముందు నోటీసుని సదరు కార్డ్‌హోల్డర్(లు) ఇవ్వబడుతుంది.

## కార్డ్ పోగొట్టుకోవడం/ దొంగిలించబడడం

- కార్డ్‌హోల్డర్ తన కార్డు సెక్యూరిటీ (భద్రత)కై బాధ్యులై ఉంటారు మరియు వారు దానిని సురక్షితంగా ఉంచుకునే అన్ని చర్యలూ తీసుకోవలసి ఉంటుంది.
- కార్డ్‌హోల్డర్ తన కార్డుని కనక పోగొట్టుకుని ఉంటే, 24–గంటల ఫోన్ బ్యాంకింగ్ నంబరుని కాల్ చేసి; ఇండస్‌మొబైల్/ ఇండస్‌నెట్/ఐవిఆర్ ద్వారా లేదా బ్లాక్ క్రెడిట్ కార్డ్ నంబరులో ఆఖరి 4 అంకెలూ ను ఎస్ఎంఎస్ ద్వారా 5676767కి, తన రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ద్వారా, తక్షణమే సదరు పోగొట్టుకోవడం గురించి పంపి బ్యాంక్‌వారికి తెలియజెప్పాలి. సదరు కార్డుపై దురుపయోగాన్ని ఆపేందుకై బ్యాంక్‌వారు తక్షణమే ఆకార్డుని డీఆక్టివేట్ చేసేందుకు ప్రయత్నిస్తారు. కార్డ్‌హోల్డర్ స్థానిక పోలీసుతో ఒక ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఎఫ్ఐఆర్)ని ఫైల్ చెయ్యాలి. కార్డ్‌హోల్డర్ బ్యాంకుకి ఒక వ్రాత పూర్వక నిర్ధారణను పంపించాలి. కార్డ్‌హోల్డర్ ఈ క్రింది డాక్యుమెంట్స్‌ని బ్యాంక్‌వారికి పంపించాలి:
  - ఒక పోలీసు అధికారిద్వారా అంగకరించబడిన ఎఫ్ఐఆర్ రిపోర్టు
  - లాస్ (పోగొట్టుకున్న)/ డిస్ప్యూటెడ్ డాక్యుమెంట్ల వివరాల గురించిన ఉత్తరం
  - కార్డ్‌హోల్డర్ నుండి ఇండెమ్నిటీ లెటర్ (నష్టపరిహారపు ఉత్తరం)
  - ఒకవేళ అంతర్జాతీయ డిస్ప్యూట్ (వివాదం) జరిగిన సందర్భంలో, పాస్‌పోర్ట్ కాపీలు
  - బ్యాంకువారు కావాలన్న మరియు వారికి సంతృప్తికలిగే మరే ఇతర డాక్యుమెంట్లయినా సరే
  - బ్యాంకువారు, తమ సొంత ఖర్చుతో, పోగొట్టుకున్న/ దొంగిలించబడిన కార్డుకై ఒక ఇన్స్యూరెన్స్ పాలిసీని తీసుకుంటారు. ఇది భౌగోళిక పరిమితులకు లోబడి ఉంటుంది మరియు షరతులు, నిబంధనలకు మరియు పాలిసీలో పేర్కొనబడిన పరిమితికి లోబడి ఉంటుంది.

## ఇతరాలు

- నేను/మేము, నాచే/మాచే ఇవ్వబడిన సమాచారమంతా నిజమైనదని ధృవీకరిస్తున్నాము. నేను/మేము, కార్డ్ హోల్డర్(లం), ఇందుమూలంగా బ్యాంకువారిని, క్రెడిట్ వెరిఫికేషన్ లేదా రెఫరెన్స్ చెక్స్, తమ ఆసక్తుల సంరక్షణ మొదలైనవాటికి, కార్డ్‌హోల్డర్‌కి /ఈ ఒప్పందానికి సంబంధించిన మరియు /లేదా మరే ఇతర ఒప్పందాలైనా లేదా కార్డ్‌హోల్డర్ కనక డీఫాల్ట్ చేసిన సందర్భంలో, తనకు సంబంధించిన అన్ని/ ఏ సమాచారం/ డాక్యుమెంట్లనైనా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్‌కం టాక్స్ అధికారులు, చట్టాన్ని అమలు చేసే అధికారులు, ట్రిబ్యునల్స్,కోర్టులు, జ్యుడీషియల్ బాడీస్, ఇతర బ్యాంకులు, క్రెడిట్ బ్యూరో, ఆర్థిక సంస్థలు లేదా మరే ఇతర తృతీయ పక్షమైన సరే, ఏ సమయంలోనైనా, వెల్లడి చేసేందుకు అధీకృతం చేస్తున్నాను/ము. కాంట్రాక్ట్ యొక్క గోప్యత మరియు రహస్యతల అధికారాన్ని మేము వదులుకుంటున్నాము.
- కార్డ్‌హోల్డర్ ఇందుమూలంగా అంగకరిస్తున్నదేమిటంటే, కార్డ్‌హోల్డర్ ఈ అప్లికేషన్‌లోను లేదా మరే విధంగానైనా అందజేసిన సమాచారాన్ని బ్యాంకు వారు మార్కెటింగ్ ఉద్దేశాలకై, కార్డ్ సంబంధిత ఆఫర్ల అమ్మకానికి, బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్‌తో సహా, కానీ దానికే పరిమితం కాకుండా, ఇఎంఐ ఆఫర్లు, క్యాష్ సంబంధిత



ఆఫర్లు, ఇన్స్యూరెన్స్ ప్రోడక్టులు మొదలైనవి సమయోచితంగా వాడుకోవచ్చునని అంగకరిస్తున్నారు. అంతేకాక, బ్యాంకువారు ఈ సమాచారాన్ని సమయోచితంగా ఇతర ఉత్పాదనలను మార్కెట్ చేసేందుకు వాడుకోవచ్చు, ఇది డిస్‌క్లోజర్ నార్మ్స్‌తో, వర్తించే విధంగా, ధృవీకరించబడుతుంది.

- బ్యాంకువారు కార్డ్‌హోల్డర్ అందజేసిన సమాచారాన్ని, టెలెమార్కెటింగ్ ఛానెల్స్/ కాల్స్ ద్వారాను లేదా డైరెక్ట్ మెయిల్ ద్వారా లేదా తాము సముచితం అనుకున్న ఇతర కమ్యునికేషన్ మరే ఇతర ఛానెల్స్‌ద్వారానైనా, వాడుకోవచ్చు. కార్డ్‌హోల్డర్(ల)కు అసౌకర్యం కలగకుండా ఉండేందుకై, బ్యాంకువారు '' డు–నాట్–కాల్'' రిజిస్టర్‌ని మెయింటెయిన్ చేస్తారు మరియు ఒకవేళ కార్డ్‌హోల్డర్(లు) కనక ఎటువంటి మార్కెటింగ్ కాల్స్‌కైనా తమను పిలవకూడదు అని అనుకుంటే, వారు సదరు కాంటాక్ట్ నంబర్లను '' డు–నాట్–కాల్'' రిజిస్టర్‌లో లిస్టింగ్ చేసేందుకని బ్యాంకువారికి తెలియజెప్పవచ్చు.
- బిజినెస్ ప్రాక్టీసులు మరియు వర్తించే ప్రావిజన్ల ప్రకారం, బ్యాంకువారు కార్డ్‌హోల్డర్ సమాచారాన్ని, సమయోచితంగా, బ్యాంకువారిచే నిర్ధారించబడిన విధానంగా, ఏ ప్రస్తుత లేదా భవిష్య క్రెడిట్ బ్యూరోతో పంచుకోవచ్చునని కార్డ్‌హోల్డర్ అంగకరిస్తున్నారు. అంతేకాదు, కార్డ్‌హోల్డర్‌కి ముందు నోటీసు ఇవ్వకుండానే బ్యాంకువారు సదరు సమాచారాన్ని పంచుకునేందుకు అర్హత కలిగి ఉంటారని కూడా కార్డ్‌హోల్డర్ అంగకరిస్తున్నారు మరియు సదరు సమాచారం కార్డ్‌హోల్డర్ యొక్క పాజిటివ్ లేదా నెగటివ్ పర్ఫార్మెన్స్/ డీఫాల్ట్‌కి సంబంధించి ఉండవచ్చును.
- క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సిఐబిఐఎల్) అనేది, భారత ఆర్థిక వ్యవస్థ పనితనాన్ని మరియు స్థిరత్వాన్ని మెరుగుపరచాలని, భారత ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వారి ఒక ప్రారంభయత్నం. ఇది బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల మధ్య సమాచారం ఎక్స్‌ఛేంజ్ అయ్యే ఒక ప్రభావవంతమైన మెకానిజం (ప్రక్రియ)ను అందజేసేందుకు ఆర్‌బిఐ వారి ప్రయత్నాలలో భాగం. ఇందువల్ల కార్డ్‌హోల్డర్లు వివిధ సంస్థల నుండి మరింత మేలైన క్రెడిట్ టెర్మ్స్‌ని పొందవచ్చు.
- ఈ ప్రారంభయత్నంలో పాల్గొంటున్న ఆర్థిక సంస్థలన్నీ కార్డ్‌హోల్డర్ల డేటా(సమాచారాన్ని)ని సిబిల్‌తో పంచుకోవలసి ఉంటుంది. ఈ విషయం దృష్ట్యా, బ్యాంకు వారు కార్డ్‌హోల్డర్లకు తెలియజేయడేమిటంటే, ఇండస్‌ఇండ్ బ్యాంక్ వారు కార్డ్‌హోల్డర్ల అకౌంట్‌కు సంబంధించిన డేటాని సిబిల్‌కి రిపోర్ట్ చేస్తారని. ఈ డేటాని క్రమబద్ధంగా తమ కార్డ్‌హోల్డర్లందరికీ అప్‌డేట్ చేస్తారు మరియు బ్యాంకువారు తమ కార్డ్‌హోల్డర్లు ఈ విషయమై అందజేస్తున్న మద్దతుకీ మరియు సహకారానికి ధన్యవాదాలు అర్పిస్తున్నారు.